1న గోర్ బంజారా జాతీయ సమ్మేళనం

టేకులపల్లి, జూన్ 26: వచ్చే నెల 1న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో గోర్ బంజారా జాతీయ సమ్మేళనం, లంబాడీ హక్కుల పోరాట సమితి 28వ ఆవిర్భావ దినోత్సవం ఉంటాయని సమితి కో కన్వీనర్ రమేష్ నాయక్ చెప్పారు. ఆయన బుధవారం టేకులపల్లిలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ.. సమ్మేళనానికి లంబాడీలంతా తరలిరావాలని కోరారు. నాయకులు నాగేశ్వరరావు నాయక్, మాలోత్ రమేష్, రవి, సురేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పాములు

దుమ్ముగూడెం, జూన్ 26: మండలంలోని గంగోలు గ్రామంలోగల అంగన్‌వాడీ కేంద్రంలోకి బుధవారం పాములు కలకలం సృష్టించాయి. కేంద్రానికి ఆయా ఉదయం రావడంతోనే తాచుపాము, పసరపాము కనిపించాయి. వాటిని గ్రామస్తులు చంపేశారు. ''పిల్లలు రాక ముందే చూశాం. లేకపోతే ఏం జరిగేదో..''నని వారు తీవ్ర భయాందోళన వ్యక్తం చేశారు.

రైతు సంఘం జిల్లా నాయకుడు మృతి

జూలూరుపాడు, జూన్ 26: రైతు సంఘం(సీపీఐ) జిల్లా ఉపాధ్యక్షుడు, జూలూరుపాడుకు చెందిన చింతా స్వరాజ్యరావు(85) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. మృతదేహాన్ని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు, జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, నాయకుడు పోటు ప్రసాద్, బీఆర్ఎస్ నాయకుడు లకావత్ గిరిబాబు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నష్ట పరిహారానికి రైతుల వినతి

వినతిపత్రం ఇస్తున్న రైతులు

అన్నపురెడ్డిపల్లి, జూన్ 26: సీతారామ ప్రాజెక్ట్ కాలువ నిర్మాణ భూ నిర్వాసిత రైతులు తమకు నష్ట పరిహారం చెల్లించాలని కోరుతూ బుధవారం దమ్మపేట మండలం గండుగులపల్లిలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణకు వినతిపత్రం ఇచ్చారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

రెండు సెల్‌ఫోన్లు తిరిగి అప్పగింత

బాధితులకు సెల్ ఫోన్‌లు అందిస్తున్న ఎస్సై రవూఫ్

టేకులపల్లి, జూన్ 26: సెల్ ఫోన్లు పోగొట్టుకున్న ఇద్దరికి వాటిని పోలీసులు తిరిగి ఇప్పించారు. ఎస్సై రవూఫ్ తెలిపిన వివరాలు.. తన సెల్ ఫోన్‌ను ఎవరో దొంగిలించారని, మండలంలోని లచ్చతండా నివాసి బానోత్ బీమ్లా 2023 మే నెలలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. టేకులపల్లికి చెందిన బానోత్ హరి, తూర్పుగూడేనికి చెందిన మడి జ్యోతి.. తమ ఫోన్ పోయిందని 2023 ఫిబ్రవరిలో ఫిర్యాదు ఇచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా ఈ ఫోన్లను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. వాటిని ఫిర్యాదుదారులకు ఎస్సై రవూఫ్ బుధవారం పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

వద్దొద్దు మత్తు.. కావొద్దు చిత్తు

కొత్తగూడెం క్రైం: విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్, ఎస్పీ

జూలూరుపాడు: మాట్లాడుతున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

జిల్లావ్యాప్తంగా బుధవారం మాదక ద్రవ్యాల నిర్మూలనోత్సవం జరిగింది. ప్రజాప్రతినిధులతోపాటు పోలీస్, వైద్యారోగ్య, ఇతర శాఖల అధికారుల ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాల్లో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మత్తుకు బానిసగా మారితే బతుకంతా చిత్తవుతుందని వక్తలు హెచ్చరించారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాలు, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించారు. పోలీసులు, పలు పాఠశాలల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల అనేక సమస్యలు వస్తాయని, విచక్షణ కోల్పోతారన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం నిరోధం, అక్రమ రవాణా అంతర్జాతీయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులు, ప్రజలతో అధికారులు కలిసి ప్రతిజ్ఞ చేశారు. మణుగూరులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. -నమస్తే నెట్‌వర్క్

పాల్వంచ: ర్యాలీలో పోలీసులు, విద్యార్థులు

మణుగూరు పట్టణంలో 2కే రన్ నిర్వహిస్తున్న అధికారులు

బీఆర్ఎస్ నేత సమాధి స్థలం ఆక్రమణ

అశ్వారావుపేట, జూన్ 26: బీఆర్ఎస్ యువ నేత సమాధి స్థలాన్ని కొందరు ఆక్రమించి తవ్వేశారు. ఇది ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పట్టణంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ యువ నేత సోమాని శ్రీనివాసరావు, రెండేళ్ల క్రితం మృతి చెందారు. స్థానిక పామాయిల్ ఫ్యాక్టరీ ఎదురుగా సర్వే నంబర్ 1228లో మృతదేహాన్ని కుటుంబీకులు పూడ్చివేసి, దానిపై మట్టితో సమాధి నిర్మించారు. వారు ప్రతి ఏటాఅక్కడ కర్మ కండలు నిర్వహిస్తున్నారు. ఏడు నెలల క్రితం ఈ సర్వే నంబర్‌లోని సుమారు ఐదెకరాల భూమిని సీపీఐ ఆధ్వర్యంలో కొందరు అసైన్‌మెంట్ ల్యాండ్‌గా భావించి ఆక్రమించారు. అక్కడ తాత్కాలిక షెడ్లు, గుడారాలు నిర్మించుకున్నారు. కొందరైతే శాశ్వత నిర్మాణాలు కూడా చేపట్టారు. ఈ క్రమంలోనే, రెండు రోజుల క్రితం శ్రీనివాస్ సమాధి వద్ద స్థలాన్ని ఆక్రమించారు. అక్కడున్న సమాధిని తవ్వేశారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ సోదరుడు రాజా రమేష్ వెళ్లి, ఆక్రమణదారులను అడ్డుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ భూమికి పూర్వం నుంచి తమకు హక్కు పట్టా ఉందని, దీనిని ఇతరులు ఆక్రమించేందుకు యత్నించడంతో కోర్టులో కేసు నడుస్తున్నదని ఫిర్యాదులో పేర్కొన్నారు. తాజాగా, ఇది ప్రభుత్వ భూమి అంటూ సీపీఐ నాయకులు ఆక్రమించారని తెలిపారు.

ఆక్రమణదారులు తవ్విన సమాధి

బాధిత కుటుంబానికి పరామర్శ

పర్ణశాల, జూన్ 26: మండలంలోని గౌరారం మాజీ సర్పంచ్ సోడే జ్యోతి బావ కుమార్తె సోడే సీతామహాలక్ష్మీ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. బుధవారం జరిగిన దశదిన కర్మకు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో ఎంపీపీ రేసు లక్ష్మీ, మాజీ సర్పంచ్ సోడే జ్యోతి, దామెర్ల శ్రీనివాసరావు, నోముల రామిరెడ్డి, తాటి వీరయ్య ఉన్నారు.

కార్మికులకు రూ.15,500 వేతనం ఇవ్వాలి

మాట్లాడుతున్న కంచర్ల జమలయ్య

కొత్తగూడెం టౌన్, జూన్ 26: ప్రభుత్వ ఆస్పత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ కార్మికులకు రూ.15,500 వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య కోరారు. వారితో ఆయన బుధవారం సమావేశమయ్యారు. తగిన వేతనం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్మికులు, నాయకులు శివారెడ్డి, మనోజ్, నాగేశ్వర్, సీతారాం, ప్రవీణ్, వంశీ, రాము, పవన్, వీరమ్మ, వరలక్ష్మి, సుగుణ, దయానంద్ పాల్గొన్నారు.

ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరి

పాల్వంచ రూరల్, జూన్ 26: ఇసుక రవాణాకు అనుమతులు తప్పనిసరని ఎఫ్‌డీవో దామెదర్‌రెడ్డి చెప్పారు. అటవీశాఖ కార్యాలయంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు అటవీశాఖకు కూడా అధికారాలు ఉన్నాయని అన్నారు.

పింఛన్లు వెంటనే ఖాతాల్లో వేయాలి

భద్రాచలం, జూన్ 26: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆసరా పింఛన్లు లబ్ధిదారులకు వెంటనే వారి ఖాతాల్లో జమ చేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి డిమాండ్ చేశారు. బుధవారం 8వ వార్డు మనుబోతుల చెరువు కాలనీలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన విధంగా రూ.4 వేల పింఛన్ అందజేయాలన్నారు. సున్నం గంగ, జీ లక్ష్మణ్, చిట్టెమ్మ, సక్కుబాయి, బాయమ్మ, సీనమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.

అయ్యప్ప కాలనీ సమస్యలు పరిష్కరించండి

భద్రాచలం, జూన్ 26: అయ్యప్ప కాలనీ, ఏఎస్ఆర్ కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వెళ్లి వినతిపత్రం సమర్పించారు. బుధవారం ఎమ్మెల్యే వెంకట్రావు ఆ కాలనీకి వెళ్లి సమస్యలను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. తిరుపతిరావు, కృష్ణమూర్తి, రమాకాంత్, రాము, చిట్టిబాబు, ఎండీ నవాబ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను పరామర్శించిన మంత్రి తుమ్మల

మణుగూరు టౌన్, జూన్ 26: ఈ నెల 17న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తల్లి రాములమ్మ అనారోగ్యంతో మృతిచెందిన విషయం విధితమే. బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేను సమితిసింగారంలోని ఆయన నివాసంలో పరామర్శించారు. అనంతరం రాములమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌నాయక్, భద్రాచలం డిప్యూటీ డీఎంహెచ్‌వో రాజ్‌కుమార్, డీఐవో బాలాజీ నాయక్ తదితరులు ఎమ్మెల్యేను పరామర్శించారు.

పద్మశ్రీ కుటుంబానికి భరోసా ఇచ్చిన మంత్రి తుమ్మల

అనారోగ్యంతో మృతిచెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య కుటుంబాన్ని మంత్రి తుమ్మల పరామర్శించారు. ఈ సందర్భంగా తమకు రావాల్సిన నజరానా, ఇంటి స్థలం రాలేదని కన్నీరుమున్నీరవ్వగా అండగా ఉంటామని మంత్రి భరోసా కల్పించి వెంటనే కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. వారు కోరిన చోట స్థలం, రూ.కోటి నజరానా ఫైల్ తనకు పంపాలని తానే స్వయంగా ముఖ్యమంత్రితో మాట్లాడి నగదు వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పద్మశ్రీ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

ఆలయ పేరును ఎందుకు మార్చారో చెప్పాలి

భద్రాచలం, జూన్ 26: భద్రాచలం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో ఉన్న దాసాంజనేయ స్వామివారి ఆలయం పేరు ముందు శ్రీసాయి దాసాంజనేయ స్వామి ఆలయమని ఎందుకు మార్చారో చెప్పాలని మూడు తరాలుగా ఆలయ బాగోగులు చూస్తున్న యశోద వంశస్తుడు, నర్సింహమూర్తి కుమారుడు యశోద వెంకట రమణ అన్నారు. బుధవారం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో మా తండ్రి ఆలయ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని, మా తాతగారి పేరు కూడా శిలాఫలకం మీద వేయండని అడిగినందుకు మా మీద పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేశారని ప్రశ్నించారు. సీఐని కలిసి వివరణ ఇచ్చామని తెలిపారు. కొందరు మమ్మల్ని ఏమీ చేయలేరనే ధీమాగా నూతన ఆలయ కమిటీ భావిస్తుందని, తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. కార్యక్రమంలో రామావఝల రవికుమార్, విశ్రాంత పోస్ట్‌మెన్ రాగం నిర్మలానందం, వైట్ల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

గోదావరి వరద ముంపు నుంచి రక్షించాలి

భద్రాచలం, జూన్ 26: గోదావరి వరద ముంపు నుంచి భద్రాచలం పట్టణ రక్షణకు శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు, భద్రాచలం నియోజకవర్గ కన్వీనర్ మచ్చా వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం వారు కరకట్ట నిర్మాణ పనులను పరిశీలించి అనంతరం మాట్లాడారు. కొత్తగూడెం కేంద్రంలో జిల్లా మంత్రులు వరదలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిసిందని, ఈ సమావేశంలో శాశ్వత పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రకటన చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంబీ నర్సారెడ్డి, గడ్డం స్వామి, బండారు శరత్‌బాబు, వైవీ రామారావు, పారెల్లి సంతోష్‌కుమార్, బీబీజీ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

బోరు వేశారు.. కనెక్షన్ మరిచారు


మర్కోడులోని పల్లె దవాఖాన వద్ద విద్యుత్ కనెక్షన్ ఇవ్వని బోరు

ఆళ్లపల్లి, జూన్ 26: ఆళ్లపల్లి మండల పరిషత్ పరిధిలో రెండు నెలల క్రితం మండల పరిషత్ నిధుల ద్వారా మర్కోడులోని పల్లె దవాఖాన, పెద్దూరులో బోర్లు వేశారు. కానీ వాటికి అవరమైన చేతిపంపు, వస్తువులు బిగించకపోవడంతో రెండు నెలలుగా వృథాగా ఉన్నాయి. ఇప్పటికైన వర్షకాలంలో ఆయా ప్రాంతవాసులకు సురక్షితమైన తాగునీరు అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్..

కరకగూడెం, జూన్ 26: విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ అని ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ ఆఫ్ సికింద్రాబాద్ సభ్యులు, గ్రామీణ వైద్యులు షేక్ సోంద్‌పాషా అన్నారు. బుధవారం మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో ఉన్న గిరిజన ప్రాథమిక పాఠశాల, రంగాపురం, గొల్లగూడెం చిన్నారులకు స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, పలకలు, డ్రాయింగ్ కిట్స్ పంపిణీ చేశారు.

సీసీ రోడ్డుకు వినతి

రామవరం, జూన్ 26: మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో గణేష్ టెంపుల్ చమాన్ చుట్టూ ఉన్న తారు రోడ్డు పక్క నుంచి సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మికి బీఆర్ఎస్ నాయకుడు మోరె భాస్కర్‌రావు బుధవారం వినతిపత్రం ఇచ్చారు. తొమ్మిదో వార్డు నుంచి గరీబ్‌పేట, నిమ్మలగూడెం, సుజాతనగర్ వెళ్లే రహదారి ఇదేనని పేర్కొన్నారు. రామవరం మెయిన్ రోడ్డు నుంచి భారీ వాహనాలు నిత్యం తిరుగుతున్నాయని, ప్రభుత్వ పాఠశాలలు కూడా ఉన్నందున విద్యార్థుల రాకపోకలు సాగుతుంటాయని వివరించారు. ఈ అన్ని విషయాలను దృష్టిలో ఉంచుకుని సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు.

కలెక్టరేట్ ఎదుట ఇఫ్టూ దర్నా

కొత్తగూడెం అర్బన్, జూన్ 26: కార్మిక వ్యతిరేకమైన నాలుగు లేబర్ కోడ్‌లను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్న డిమాండ్‌తో ఇఫ్టూ నాయకులు బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌కు వినతిపత్రం ఇచ్చారు. తోడేటి నాగేశ్వరరావు (జిల్లా అధ్యక్షుడు), కొక్కు సారంగపాణి (జిల్లా ప్రధాన కార్యదర్శి), డి.ప్రసాద్, గౌని నాగేశ్వరరావు, సంజీవ్, మోత్కూరి మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హెల్త్ సబ్ సెంటర్లలో హరితహారం

అశ్వారావుపేట రూరల్, జూన్ 26: మండలంలోని నందిపాడు, తిరుమలకుంట, రెడ్డిగూడెం హెల్త్ సబ్ సెంటర్లలో వినాయకపురం పీహెచ్‌సీ వైద్యులు రాందాస్ నాయక్, కృష్ణ దీపక్‌రెడ్డి బుధవారం హరితహారం మొక్కలు నాటారు. సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, సిబ్బంది విజయలక్ష్మి, శ్రీనివాస్, రాజు,శారద, లక్ష్మి, విజయలక్ష్మి, వెంకటలక్ష్మి, విజయనాంచారి, రాములమ్మ, బూబినాంచారి, కృష్ణవేణి, సౌజన్య, భవాని, రవి , విజయరెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అన్నపురెడ్డిపల్లి, జూన్ 26: మండలంలోని ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆనందకుమార్ బుధవారం మొక్కలు నాటారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులందరికీ నష్ట పరిహారం

పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య

మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య

జూలూరుపాడు, జూన్ 26: సీతారామ కెనాల్ నిర్మాణంతో భూములు కోల్పోతున్న అర్హులైన రైతులందరికీ ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని పాల్వంచ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య చెప్పారు. మండలంలోని వినోభానగర్ పంచాయతీ కార్యాలయంలో భూనిర్వాసిత రైతులతో ఆయన బుధవారం సమావేశమయ్యారు. తహసీల్దార్ స్వాతిబిందు, ఎంఈవో వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి నిత్య కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

భద్రాచలం, జూన్ 26: సీతారామచంద్రస్వామివారి దివ్యక్షేత్రంలో బుధవారం సీతారాములకు అర్చకులు నిత్య కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాతం పలికి, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్య హోమాలు, నిత్య బలిహరణం, తదితర నిత్య పూజలు నిర్వహించారు. అనంతరం బేడా మండపంలో స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపి, కల్యాణంలో పాల్గొన్న వారికి స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలి

బూర్గంపాడు, జూన్ 26: నర్సరీల్లో పెంచే మొక్కలను షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలని అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో విద్యాచందన అధికారులను ఆదేశించారు. మండల పరిధిలోని అంజనాపురం, మోరంపల్లి బంజర్ పంచాయతీల్లోని నర్సరీలను బుధవారం ఆమె పరిశీలించారు. నర్సరీల్లో మొక్కల పెంపకంపై సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంపీడీవో జమలారెడ్డి, ఎస్‌బీఎం కన్సల్టెంట్, ఏపీవో, కార్యదర్శులు పురుషోత్తం, భవాని, ఈసీ, టీఏలు పాల్గొన్నారు.

బుసురాయి గ్రామంలో వైద్యశిబిరం

ఆళ్లపల్లి, జూన్ 26: మారుమూల ఏజెన్సీ ప్రాంతం అయిన మండలంలోని వెంకటాపురం పంచాయతీ బుసురాయి గ్రామంలోని గొత్తికోయ గుంపులో బుధవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డా.రేవంత్ వైద్య శిబిరం నిర్వహించారు. ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి, ఇన్‌చార్జ్ ఎంపీడీవో బత్తుల శ్రీనివాస్ పాల్గొని గ్రామంలో పరిశుద్య పనులను చేపట్టారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో టేకులపల్లి సీఐ.సురేష్, ఎస్సై సంతోష్, గణేష్, పీహెచ్‌సీ సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలను కలిసిన కలెక్టర్, ఎస్పీ

భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 26 (నమస్తే తెలంగాణ) : జిల్లా పర్యటనలో భాగంగా ఇల్లెందు అతిథి గృహానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును భద్రాద్రి కలెక్టర్ జితేశ్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై మంత్రి వారితో చర్చించారు.

ఆపరేషన్ 'కగార్'ను వ్యతిరేక దినంగా పాటించండి..

మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేర లేఖ విడుదల

కొత్తగూడెం క్రైం, జూన్ 26 : ఆపరేషన్ 'కగార్'ను వ్యతిరేక దినంగా పాటించాలంటూ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పేరుతో బుధవారం ఒక లేఖ విడుదలైంది. దేశ ప్రజలపై కొనసాగుతున్న పాశవిక సైనిక దాడులను వ్యతిరేకిస్తూ జూలై 1వ తేదీన కగార్ వ్యతిరేక దినంగా పాటించాలంటూ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో విడుదలైన లేఖ చర్చనీయాంశంగా మారింది. దేశంలోని దండకారణ్యంలో రాజకీయాధికారం, జల్-జంగల్-జమీన్ కోసం పోరాడుతున్న విప్లవకారులు, ఆదివాసీలపై ఆరు నెలలుగా ఊచకోత మొదలు పెట్టారని లేఖలో పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ముదువెండి గ్రామంలో ఆరు నెలల పాపతో మొదలైన ఊచకోతకు ఆరు పదులు దాటిన వారు కూడా బలవుతున్నారని ఆరోపించారు. దేశంలో కొనసాగుతున్న ఇలాంటి పాశవిక దాడులను వెంటనే నిలిపి వేయాలని, దండకారణ్యంలో మోహరించిన బలగాలను వెనక్కి పంపించాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాయుద్ధ అంతర్జాతీయ సంఘీభావ కమిటీ జూలై 1వ తేదీన ప్రపంచ కగార్ వ్యతిరేక దినంగా పాటించాలంటూ పిలుపునిచ్చినట్లు పేర్కొన్నారు. ఆరోజు కగార్ వ్యతిరేక ప్రదర్శనలు చేపట్టాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

అదుపుతప్పి పల్టీ కొట్టిన లారీ..

బూర్గంపాడు, జూన్ 26: అదుపు తప్పి లారీ పల్టీ కొట్టిన ఘటన బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. లారీ గోధుమల లోడుతో జగదల్పూర్ నుంచి రాజమండ్రి వెళ్తుంది. ఈ క్రమంలో పాత సారపాక మూలమలుపు వద్ద ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి పక్కనే ఉన్న కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో డ్రైవర్, క్లీనర్ తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులుఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరిస్తున్నారు.

వివాహిత అదృశ్యం

అశ్వారావుపేట, జూన్ 26: వివాహిత అదృశ్యంపై కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండలంలోని ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన మొడియం రవి కుమార్-విజయ దశమి పదేళ్ల క్రితం కుటుంబ పెద్దల అంగీకారంతో ప్రేమ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ఈ నెల 22న బట్టలు కుట్టించుకుని వస్తానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లిన విజయ దశమి తిరిగి రాలేదు. ఆమె ఆచూకీ కోసం కుటుంబ సభ్యులు అన్నిచోట్ల ఆరా తీసినప్పటికీ జాడ తెలియలేదు. ఆమె భర్త రవి కుమార్ బుధవారం ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై శివ రామకృష్ణ కేసు నమోదు చేశారు. దర్యాప్తు జరుపుతున్నారు.

ప్రభాత్‌నగర్‌లో..

పాల్వంచ రూరల్, జూన్ 26: వివాహిత అదృశ్యంపై రూరల్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మహబూబాబాద్‌కు చెందిన యువతికి మండలంలోని ప్రభాత్‌నగర్ (పాండురంగాపురం)కు చెందిన యువకునితో రెండు నెలల క్రితం వివాహమైంది. ఈ నెల 25న అత్త, భర్త బయటకు వెళ్లి తిరిగొచ్చేసరికి కనిపించలేదు. అన్నిచోట్లు గాలించినప్పటికీ జాడ తెలియలేదు. వారు ఇచ్చిన ఫిర్యాదుతో బుధవారం కేసు నమోదైంది.

గుట్కాల పట్టివేత

పాల్వంచ రూరల్, జూన్ 26: మండలంలోని బసవతారక కాలనీలోగల కిరాణా దుకాణాలను రూరల్ పోలీసులు బుధవారం ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం తనిఖీ చేశారు. ముక్కా శశాంక్ దుకాణం నుంచి రూ.95,980 విలువైన గుట్కా ప్యాకెట్లను స్వాధీనపర్చుకున్నారు. శశాంక్‌పై కేసు నమోదు చేశారు.

కోతుల దాడిలో దంపతులకు గాయాలు

రామవరం, జూన్ 26: బైక్‌పై వెళ్తున్న దంపతులపై వానర మూక దాడి చేసింది. బైక్ అదుపుతప్పి పడడంతో ఆ దంపతులకు గాయాలయ్యాయి. గౌతంపూర్ ప్రాంతానికి చెందిన నుతి కుర్తి విష్ణు దంపతులు బుధవారం కొత్తగూడెం నుంచి బైక్‌పై వస్తున్నారు. నాళ్ల ఏరియా జెండా వద్ద ఒక్కసారిగా కోతుల మంద దాడి చేసింది. బైక్ అదుపుతప్పి పడిపోయింది. విష్ణుకు తీవ్రంగా, ఆయన భార్యకు స్వల్పంగా గాయాలయ్యాయి. కుటుంబీకులు కొత్తగూడెంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు.

ఇసుక అక్రమ నిల్వలను అరికట్టాలి

భద్రాచలం, జూన్ 26: అక్రమ ఇసుక నిల్వలను అరికట్టాలని కోరుతూ మహజన సమితి ఆదివాసీ మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కంగాల రమణకుమారి బుధవారం తహసీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆదివాసీ చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని అగ్రవర్ణాల వారు ఇసుకను అక్రమంగా రవాణా చేస్తూ అధిక ఆదాయం పొందుతున్నారని వాపోయారు. ఈ విషయంపై స్పందించిన తహసీల్దార్ ఇసుక అక్రమ నిల్వలను అరికడతానని వారికి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పలక ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

బియ్యం వితరణ

భద్రాచలం, జూన్ 26: ఇటీవల మరణించిన మాల మహానాడు జిల్లా నాయకుడు కాపుల గోపి దశదిన కార్యక్రమానికి స్థానిక చేతన మీ సేవా నిర్వాహకుడు భూక్యా రంజిత్‌కుమార్ 50 కేజీల బియ్యాన్ని మథర్ థెరిస్సా వ్యవస్థాపక అధ్యక్షుడు కొప్పుల మురళి చేతుల మీదుగా బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మీ సేవ నిర్వాహకులు పాల్గొన్నారు.

టన్నెల్ పనుల పరిశీలన

రామవరం, జూన్ 26: సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 ఇంక్లైన్ గనిలో టన్నెల్ నిర్మాణ పనులను ఏజీఎం (సివిల్) రామకృష్ణ బుధవారం పరిశీలించారు. డీవైఎస్ఈ అచ్యుతరామయ్య, సూపర్‌వైజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.